శ్రీయుత గౌరవనీయులైన **CGM - RAC**, తేది : 27-01-2022

**TS SPDCL**, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ గారికి...

ఆర్యా!

**విషయము :** డిస్ట్రిబ్యూషన్ మరియు రిటేల్ సప్లయి చేస్తున్న కంపెనీల టారిఫ్ ప్రతిపాదన, ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి...

సందర్భము : 1. గౌరవనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేది 29-12-2021 బహిరంగ ప్రకటన సందర్భముగా

2. తమరు నిర్వహించే డిస్కమ్‌ల బహిరంగ విచారణలో నాకు వ్యక్తిగతముగా మాట్లాడడానికై 3 నిమిషాల సమయం ఇవ్వగలరని ప్రార్థన.

× × ×

సమస్య – సలహా : 1.

**1. హైదరాబాద్, హబ్సిగూడ ADE పరిధిలో విద్యుత్ ప్రమాదంతో Miryala Rambabu గారు మరణించడం జరిగింది. ఎక్స్గ్రేషియా కొరకు అర్జీ పెట్టుకోవడానికి కూడా అతని భార్యకు సరి అయిన సహాయం చేసే వారు లేనందున ఆమె కు సంబంధించిన సమాచారాన్ని ఆమె శ్రేయోభిలాషుల లో ఒకరు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యాలయానికి, అతనికి సంబంధించిన కాగితాలు (ఎఫ్ఐఆర్ పంచనామ రిపోర్టు మొదలైనవి) అందజేశారు .కాగితాలను నేను యం. మురళీ కృష్ణ ADE కార్యాలయానికి తీసుకువెళ్తే వారు, వారి సిబ్బంది తీసుకోవడానికి తొలుత నిరాకరించారు. ఆ తర్వాత తీసుకొని ఒరిజినల్ తీసుకురమ్మని తెస్తేనే సర్టిఫై చేసి పంపిస్తా అని చెబితే మరోమారు ఒరిజినల్ ADE గారి ఆఫీస్ లో ఒరిజినల్ ఇచ్చి తేదీ:10-01-2022నాడు రెండు గంటలకు వెళ్లి కూర్చుంటే సాయంత్రం 5 గంటల వరకు కూర్చోబెట్టుకొని తిరిగి తర్వాత రమ్మని తెలిపారు. రెండు రోజుల తర్వాత తిరిగి మళ్ళీ వ్యక్తిగతంగా రమ్మని తెలిపారు. పదే పదే ఎందుకు పిలవడం? కాగితాలు ఒరిజినల్ అన్ని ఇచ్చిన తర్వాత చూసి సర్టిఫై చేసి ఒరిజినల్ వాపస్ ఇస్తే సరిపోతుంది కదా అని మా కిసాన్ సంఘ్ నాయకులు అడిగితే (శ్రీధర్ రెడ్డి. TSERC-SAC మెంబర్ గా పరిచయం చేసుకొని) నీవే వచ్చి మాట్లాడు. లేకపోతే ఇష్టం వచ్చినట్టు రాసి పంపుతాను అని తెలిపారు. బాధితురాలికి చిన్నబాబు ప్రస్తుతం ఆమె గర్భవతి కూడా. ఆమెకు కోదాడ నుండి ఇక్కడికి వచ్చే వెసులుబాటు లేకనే BKSను ఆశ్రయించింది. మానవతా దృక్పథంతోనో, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీతో నైనా ఆ పేద బాధితురాలికి ఎక్స్గ్రేషియా ఇప్పించగలరు అని విన్నవించుకుంటున్నాము. బాధితుల / వారి తరఫున వచ్చే వారి పట్ల ADE ప్రవర్తనలో మార్పు కూడా తీసుకు రావాల్సిన అవసరం ఉంది. దాని కొరకు కూడా ఉన్నతాధికారులు ప్రయత్నం చేయగలరని కోరుతున్నాను.**

**2. హైదరాబాద్ సౌత్ సర్కిల్ లో విద్యుత్ వినియోగం ఎంత? బిల్ కలెక్షన్ ఎంత? లెక్కకు రానిది ఎంత?**

TSERC HYDERABAD INWARD
27 JAN 2022
No. Sign

**దీని ప్రతి :**

సెక్రెటరీ, **TS ERC**, గారి ద్వారా గౌరవ కమిషన్‌కు సమర్పించడమైనది.

సంతకం [signature]

పేరు : Murali Krishna

**BOOK POST**

To :

The Secretary, TS ERC,
H.No. 11-4-660, 5th Floor,
Singareni Bhavan, Red Hills,
Lakdi-ka-pool, Hyderabad
PIN - 500004, Telangana State.

From :

M. Murali Krishna.
H.NO-G2 Rajput Residency.
Old Ramalayam Road, Nallakunta-500044.

Cell : 888 666 3605.